# <u>భారత్ పాకిస్తాన్ ల మధ్య ఖైదీల జాబితా మార్పిడి</u>

జనవరి 1, 2017

భారత్ పాకిస్తాన్ లు ఈ రోజు న్యూ ఢిల్లీ మరియు ఇస్లామాబాద్ లలో ఏకీ కాలములో, దౌత్య మార్గాల ద్వారా, భారత్ పాకిస్తాన్ ల మధ్య వున్న కన్సులర్ అక్సెస్ అగ్రీమెంట్ ప్రకారము, ఒకరి జైలులో వున్న ఇంకొక దేశపు ఖైదీల జాబితా (పౌర ఖైదీలు మరియు జాలర్లతో సహా) పంచుకొన్నారు.

మే 31, 2008 న సంతకాలు జరిగిన ఈ అగ్రీమెంట్ ప్రకారము ప్రతి సంవత్సరము లో రెండు సార్లు – జనవరి 1 న మరియు జులై 1 న ఒకరి జైలులో వున్న ఇంకొక దేశపు ఖైదీల సమగ్ర జాబితా పంచుకోవాలి.

ఇరు దేశాల లో బందీగా వున్న ఖైదీలు మరియు జాలర్ల తో సహా మానవ సంబంధిత అంశాలను పాకిస్తాన్ తో త్వరితంగా పరిష్కరించటానికి భారత్ కట్టుబడి వుంది. ఈ సందర్భంలో పాకిస్తాన్ నుండి వచ్చి భారత్ లో బందీగా వుండి విడుదలకు మరియు వెనక్కి పంపుటకు అర్హత కలిగిన వ్యక్తుల జాతీయత ఖరారు కొరకు మరియు పాకిస్తాన్ కస్టడీ లో వున్నభారత్ నాగరికుల ను కలవటానికి కన్సులర్ అవకాశానికై మేము ఎదురు చూస్తున్నాము.

న్యూ ఢిల్లీ

జనవరి 1, 2017